19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు : 8

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నా

**-గట్టు వామన్ రావు కేసులో అసలు దోషులకు శిక్ష పడాలి**

**-సీబీఐ విచారణలో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర బయటపడాలి**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 12 :** గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు. ఇది న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. మంథనిలో నడిరోడ్డుపై అడ్వకేట్ వామన్ రావు దంపతులు హత్యకు గురైతే అప్పటీ బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. నిష్పక్షపాతంగా విచారణ చేయకుండా అసలు దోషులను కాపాడిందన్నారు. కుమారుడు, కోడలిని కోల్పోయిన ఆ వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సిన

-2లో

## సైన్స్ వింగ్ కళాశాలలో.. నూతన భవనం వినియోగంలోకి తేవాలి



**-మౌలిక వసతులు కల్పించాలి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 12 :** కారా?నగడ్డలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల( సైన్స్ వింగ్)లోని నూతన భవనంలో సౌక ర్యాలు కల్పించి తరగతులు ప్రారంభిం చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఈ కళాశాలను కలెక్టర్ సందర్శిం చారు. ఇక్కడ జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మరమ్మతు పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఉన్న స్క్రాప్ తొలగిం చాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలకు ఎటువంటి మరమ్మతులూ చేపట్టరాదని, వాటన్నింటినీ పూర్తిగా తొలగించాలని అన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15 లక్షలు విద్యార్థులకు టాయిలెట్స్, శుద్ధి చేసిన తాగు నీరు అందించేందుకు, తరగతి గదుల్లో అత్యవసర మరమ్మతుల కోసం వినియోగించాలని అన్నారు. ఈ కళాశాలలో ఆరు తరగతులతో

-2లో

## మొబైల్ ఫోన్ పోతే

# సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి

**-సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి**

**-జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 12:** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 144 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబై ల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుం దని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1268 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిం దన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిం దని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో నోడల్ అధికారుల ను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సిఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సిఈఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతిక ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సిఈఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుళ్లు అజర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , సిఈఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ అజర్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా

# 35.96 కిలోల గంజాయి దహనం

### జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 12:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన 36 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 35.96 -కిలోలను ఎన్డిపిఎస్ చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన గంజాయి విలువ సుమారు 9 లక్షలు రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ గా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కమిటీ సభ్యులుగా ఎస్బి డిఎస్పీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సీసీఎస్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్డిపిఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన 36 కేసులలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘుచందర్, రాములు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సి.ఐ లు రవి,కరుణాకర్, ఆర్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఒక ఉద్యమ పార్టీ, ప్రజల పార్టీ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 12 :** ఈనెల 14వ తేదీన కరీంనగర్ లో నిర్వహించే బీసీ కధనబేరి సభ విజయవంతం చేయాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునించారు. మంగళవారం కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యకర్తలకు, నాయకులకు గంగుల కమలాకర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయిందన్నారు. సమృద్ధి సాగునీరు, త్రాగునీరు అందించామన్నారు. పాడిపంటలు పండాయన్నారు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజాపక్షంలో ఉంటూ ప్రజలకు అండా నిలువాల్సిన అవసరముందన్నారు. ఈ నెల 14న తలపెట్టిన బీఆర్ఎస్ బీసీ కధనబేరి సభ ను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఒక ఉద్యమ పార్టీ, ప్రజల పార్టీ అన్నారు. బీసీలను 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ డ్రామా ఆడుతుందన్నారు. కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని ప్రజల్లో నిగ్గ చేర్చాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాదికారం రావాలని అన్నారు. అందుకే బీసీ కధనబేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్లో ఈ నెల 14న నిర్వహించనున్న బీఆర్ఎస్ బీసీ గర్జన సభ లో సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుతాన్ని నిలదీస్తామన్నారు. కేసిఆర్ పాలనలో బీసీలకు అన్ని విధాలుగా ప్రాధాన్యతనిచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత..

-2లో

## ఆవుల ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాన్ని పట్టుకున్న బిజెపి నాయకులు



**చురకలు విలేకరి ఎండపల్లి ఆగస్టు 12 :** ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామంలో ప్రతి మంగళవారం పెద్ద మొత్తంలో పశువుల వారసంత నిర్వహిస్తారు. అధిక మొత్తంలో ఆవులతో వెళ్తున్న వాహనాన్ని బిజెపి రాష్ట్ర కన్వీనర్ కొము రాంబాబు, మండల అధ్యక్షుడు హనుమంతరావు, బిజెపి నాయకుల సహాయంతో. వాహనాన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని అని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## టాస్క్ ఆధ్వర్యంలో జెఎన్టీయూలో అవగాహన సదస్సు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 12 :** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జెఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో అవగాహన, ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ ప్లేస్మెంట్ ట్రైనింగ్, పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ,ఉద్యోగ అవకాశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.ఎస్.విశ్వనాథ రాజు, వైస్ ప్రిన్సిపల్ కె. శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీకు భాధ్యత లేదా?రైతుల గోస మీకు పట్టదా

**-తెప్పించాల్సింది పోయి తెగించి రోడ్డు ఎక్కుతారా?**

**-ఇదెక్కడైనా ఉందా? బి ఆర్ ఎస్ నాయకుల ధర్నా పై పలువురు రైతుల విమర్శలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 12 :** మీకు భాధ్యత లేదా? రైతుల గోస మీకు పట్టదా? కేవలం రైతుల ఓట్లు కావాలి. కానీ రైతుల గోస మీకు పట్టదా?మీ పార్టీ నాయకుడే కదా సిరిసిల్లకు శాసనసభ్యులుగా ఉన్నది. తెప్పించాల్సింది పోయి తెగించి రోడ్ల పైకి ఎక్కి బి ఆర్ ఎస్ నాయకులు ఎలా ధర్నా చేస్తారని ఎల్లారెడ్డిపేట కు చెందిన నేవూరి శ్రీనివాస్ రెడ్డి,గన్న మల్లారెడ్డి యూరియా కోసం బి ఆర్ ఎస్ నాయకులు మంగళవారం ఉదయం చేసిన ధర్నా పై తీవ్ర విమర్శలు చేశారు స్థానిక శాసనసభ్యులు గా బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కేటీఆర్ ఉన్నాడని రైతులకు యూరియా తెప్పించే భాధ్యత మీకు కూడా ఉందనే విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా రాష్టంలో అధికారం లో ఉందని, కేంద్రం లో బిజెపి అధికారంలో ఉందని యూరియా తెప్పించే భాధ్యత స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ తో పాటుగా, కాంగ్రెస్, బీజేపీ నాయకులకు కూడా యూరియా తెప్పించే భాధ్యతలు తీసుకుని న్యాయం చేయాలని రైతులు పేర్కొన్నారు.

## ఘనంగా సీతల పండుగ సంబరాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 12 :** పాలకుర్తి మండలం భామల నాయక్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి శీతల పండగ ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గ్రామస్తులు తండోప తండాలుగా తరలివచ్చి గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, పాడిపంట వర్షాలు సమృద్ధిగా కురావాలని మొక్కడం జరిగింది.ఈ కార్యక్రమం లోగ్రామ పెద్దలు కెలధన్,సారయ్యా కొబ్లీయా, రాజు, మూడ్ రమేష్, మూడ్ మాటి, చందర్, పున్నం చందు , రవి, డెలిషింగ్ చంద్రశేఖర్, జైపాల్,సమ్మయ్య, వసురం, జంకిలాల్, తిరుపతి, గట్టయ్య, రాజేష్, మరియు, &గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్ యువకులు తదితరులు అందరు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ ఒక ఉద్యమ పార్టీ, ప్రజల పార్టీ

**మొదటి పేజీ తరువాయి...** అభివృద్ధి కోసం ఎక్కడా తట్టెడు మట్టి పోసింది లేదన్నారు. అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. కాళేశ్వరం తెలంగాణ వరప్రధాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు రాక మిడ్ మానేరు, ఎల్ఎండి ఎండిపోయిందన్నారు. సాగునీరు, త్రాగునీరు లేక తల్లడిల్లి పోతున్నారన్నారు. అందుకే ప్రజావ్యతిరేక రేవంత్ ప్రభుత్వాన్ని కడిగిపారేయాలన్నారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ రానున్నారన్నారు. నియోజకవర్గంనుండి సుమారు పదివేల మందికి తగ్గకుండా సభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ లు పిల్లి శ్రీలత-మహేష్, తిప్పర్తి లక్ష్మయ్య, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు , పార్టీ కార్యకర్తలు. మాజీ ప్రజాప్రతినిధులు.. తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నా

**మొదటి పేజీ తరువాయి...** అప్పటి ప్రభుత్వ పెద్దలు.. విచారణను తప్పుదోవ పట్టించి అసలు హంతకులను కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ప్రజా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కోరినా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. చివరకూ... న్యాయమే గెలుస్తుందన్నారు.

## సైన్స్ వింగ్ కళాశాలలో.. నూతన భవనం వినియోగంలోకి తేవాలి

**మొదటి పేజీ తరువాయి....**కూడిన నూతన భవన నిర్మాణం నాలుగేళ్ల క్రితం ఆగిపోయినం దున ఈ భవనాన్ని వినియోగంలోకి తీసు కురావాలని సూచించారు. తరగతులు ప్రారంభించేందుకు అవసరమైన డోర్లు, కిటికీలు, బ్లాక్ బోర్డ్స్, ఫర్నిచర్, బెంచీలు తదితర అవసరాలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నూతన భవనంలో తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకటరమణచారి ఉన్నారు.

# పుష్కర ఘాట్ సత్వరంగా అయ్యేలా చర్యలు తీసుకోండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 12.:** రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామ శివారులో గల గోదావరి వద్ద పుష్కర ఘాట్ నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలి అని ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు లలిత్ కుమార్ ను కోరారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సమీపంలో పుష్కర ఘాట్ టెండర్ కోసం ఆర్ జి 1 జి ఎం ను కలవడం రామగిరి లావణ్య నాగరాజు మంగళవారం కలిశారు. రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆర్ జి 1 జి ఎం లలిత్ కుమార్ ను కలవడం తెలిపారు .



ముస్త్యాల గ్రామానికి చెందిన పుష్కర ఘాట్ పనులకోసం గత మూడు నెలల క్రితం ముస్త్యాల గ్రామానికి పుష్కర ఘాట్ కోసం కలవగా సివిల్ డిపార్ట్ మెంట్ వాళ్లను పంపి ఎస్టిమేషన్ చేయడం జరిగింది అని లావణ్య పేర్కొన్నారు. పుష్కర ఘాట్ పనులు మొదలు పెట్టలేదు కావున పుష్కర ఘాట్ పనులు మొదలు పెట్టాలని జిఎం లలిత్ కుమార్ కోరారు. జి ఏం సానుకూలంగా స్పందించి ఎస్టిమేషన్ చేసి కొత్తగూడెం టెండర్ కోసం పంపామని కొత్తగూడెం నుండి ఫైలు తిరిగి రాగానే పనులు మొదలు పెట్టడం జరుగుతుందని జీ ఏం లలిత్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి కొండ్రా అంజయ్య పాల్గొన్నారు

# రైతు బీమా పై నిర్లక్ష్యం వద్దు

**-వ్యవసాయ విస్తరణ అధికారి ప్రొద్దుటూరు సతీష్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 12 :** జూన్ 5 లోపు వ్యవసాయ భూములు కొనుగోలు చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగి ఉన్న రైతులంతా వెంటనే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని హుజురాబాద్ మండల పోతిరెడ్డి పేట సిరిసపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి ప్రొద్దుటూరి సతీష్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పట్టా పాస్ బుక్ కలిగి ఉండి ఆధార్ కార్డులో 18 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు గల ప్రతి రైతుకి ఉచితంగా రైతు బీమా కల్పిస్తుందన్నారు. గత ఏడాదిలో రైతు బీమాలో నమోదుకాబడిన రైతులు ఈ



మధ్యకాలములో ఆధార్ కార్డులో ఏవైనా మార్పులు చేసుకుంటే, అలాగే నామిని వివరములు మార్పు కోసంవ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. రైతు బీమా పూర్తిగా ఉచితంగా నమోదు చేస్తున్నామని, ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రైతు ఏ కారణం చేత మరణించిన రైతు బీమాలో నమోదు కాబడిన నామినికి ఐదు లక్షల రూపాయలు వస్తాయని తెలిపారు. రైతు బీమా దరఖాస్తులో రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్ జిరాక్స్ లను జతపరిచి సిర్సపల్లిలో గల రైతు వేదిక నందు ఈనెల 13వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు స్వయంగా అందజేయాలని కోరారు. రైతు భీమా పథకంలో నిర్ణీత సమయంలో నమోదు కానీ రైతులకు బీమా వర్తించదని, రైతు బీమా విషయంలో రైతులు నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. గతంలో చాలామంది వివరాలు సక్రమంగా లేక రైతు బీమా పొందలేకపోయారని, రైతులకు ఈ విషయంలో ముందు జాగ్రత్త వహించాలని కోరారు. రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే 6304902167 మొబైల్ నెంబర్ లో తనను సంప్రదించాలని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రొద్దుటూరు సతీష్ కోరారు.

# ఎరువుల విక్రయాలలో నిబంధనలు పాటించాలి

**-జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (12) :** ఎరువుల విక్రయాలలో నిబంధనలు పాటించాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. మంగళవారంజగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహింపట్నం, యామపుర్, తిమ్మపుర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ,మండల కేంద్రం లోని అగ్రోస్ రైతు సేవ కేంద్రాలలో జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ మరియు ఈపాస్ లో ఎరువుల అమ్మకాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలలో నిబంధనలు తప్పకుండా పాటించాలని, ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఈపోస్ ద్వారా చేపట్టాలని, అమ్మకాలు కి సంబందించిన రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటెయిన్ చేయాలని, లేనిచో ఫర్టీలేజర్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. రైతులకి అవసరం మేరకే యూరియా విక్రయించాలని అధిక మొత్తం లో కొందరికే ఇవ్వరాదని, రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించకుండ సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్, సహకారసంఘ కార్యదర్శులు మంత్రి సతిష్, నేమురి మహేంధర్,పి సంపత్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ష్టేషన్‌కు అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఎర్పాటు

**-పనులు పరిశీలించిన జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట్ 33/11కేవీ సబ్టేషన్ లో సామర్థ్యానికి మించి లోడు నమోదు అవుతున్న దృష్ట్యా రూపాయలు 85 లక్షలతో అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ మంజూరి కావడం జరిగింది. మూడు రోజుల క్రితం సబ్టేషన్ లో ఉంచారు. ఎర్పాటు స్థాపనకు అవసరమయ్యే విస్తరణ పనులను మంగళవారం జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలని, 18 వ తేదీ లోగా అందుబాటులోకి తేవాలని గుత్తేదారు ను సుచించారు. ఖరీఫ్ పంటల కొరకు లోడు రోజురోజు కూ అనూహ్యంగా పెరుగుతుందని, వాటిని తట్టుకోవాలంటే రెండవ 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ వినియోగంలోకి తేవడం జరిదన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డీఈ మధు సూదన్, మల్లాపూర్ ఏడీఈ మనోహర్, కన్స్ట్రక్షన్ ఏడీఈ రాజబ్రహ్మాచారి, ఏఈ రవి, సబ్ ఇంజినీర్ చవాన్ ఇందాల్, లైన్మన్ రాము, కాంట్రాక్టర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



# గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి

**-ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్**

**చురకలు విలేకరి జగిత్యాల ఆగష్టు (12) :** బి అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 90ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ముందు అఖిల భారత విద్యార్థి సమైక్య జెండా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జెండా ఆవిష్కరణ చేసి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులకు స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ 1936 ఆగస్టు 12 న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో బెనారస్ లో ఏఐఎస్ఎఫ్ ఏర్పాడి నేటికి 90 ఏళ్ళు అయింది చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అని నినదించి స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనీ తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమంలో పాల్గొని పోరాడిన చరిత గల భారత దేశ మొట్ట మొదటి ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ ఎఫ్ అని 90వ వసంతంల్లోకి అడుగు పెడుతుందని.ఏఐఎస్ఎఫ్ జెండాను విద్యార్థులు తమ హక్కుగా చేర్చుకొని విద్య వ్యతిరేక పోరాటాలు చేయాలని పిలుపు ఇచ్చారు.ఒకవైపు ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చి విద్యను నిర్లక్ష్యం చేస్తుంటే మరో వైపు విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతున్న అధి కార యంత్రాంగం దాన్ని నియంత్రణ చేయడం లో విఫలము అవుతుంది ఇది కొంత మంది విద్యార్థుల పై తీవ్రంగా ప్రభావం పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు గంజాయికి వ్యతిరేకంగా పోరాడాలని భవిష్యత్తు సమర శిల పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వెన్న మహేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలీక్ ఉపాధ్యక్షులు మంద రాకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య భరత్ రాథోడ్ వేణు సంజయ్ రేవంత్ సాయి హర్ష నిఖిల్ మణి దీప్ సోహైల్ సాహిబ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**-మండల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో ఇబ్రహింపట్నం మండల విధ్యధికారి బండారి మధు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (12) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఇబ్రహింపట్నం మండల విధ్యదికారి బండారి మధు అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల వనరుల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు లతో ఎంఇఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రధానోపాధ్యాయులు పాఠశాల స్థాయి ప్రణాళికలను రచించుకుని వాటిని అమలు చేస్తూ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఇందులో విద్యార్థుల యొక్క ప్రగతి నివేదికలను ప్రగతి నివేదికలను సమీక్షించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారిని అన్ని రంగాల్లో ముందుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థుల యొక్క ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క పాఠశాలలో అమలు చేయాల్సిం దిగా సుచన చేశారు.పాఠశాల యొక్క అన్ని విభాగాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండలని సుచిం చారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడెంటి కార్డుల పంపిణి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామం లో ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కు ఐడెంటిటీ కార్డులను గ్రామానికి చెందిన ఆర్ యం పి డాక్టర్ నేమూరి శ్రీధర్ అందజేశారు.ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం ఇదే విధంగా ఇంకా పాఠశాల కు అవసరాలు ఏమి ఉన్న గ్రామ పెద్దలు అందజెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య ,తాజా మాజీ ఉప సర్పంచ్ కోటి దేవ రెడ్డి, సాదాల మహేష్, రాపెల్లి మహేష్, వడ్డేపల్లి ప్రవీణ్ . సాదాల చిన్న రెడ్డి, నేరెళ్ల సత్తన్న,ఉపాధ్యాయులు మండలోజు అశోక్ , అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్ , ఆడెపు నరేష్ , అల్లాడి హరి ప్రసాద్ , బొల్లు శంకర్ విద్యార్థులు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మెజిస్ట్రేట్ ఎక్స్ఐ టీమ్ విజయం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 12 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటిల్లో భాగంగా, మంగళవారం మెట్ పల్లి స్టేడియం లో నిర్వహించిన క్రికెట్ పోటీలో ప్రెసిడెంట్ ఎక్స్ ఐ టీమ్ పై మెజిస్ట్రేట్ ఎక్స్ ఐ టీమ్ విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కెప్టెన్ కంతి మోహన్ రెడ్డి నిర్ణీత 15 ఓవర్లలో 129 పరుగులు చేయగా, మెజిస్ట్రేట్ టీమ్ 2 ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యం పూర్తిచేసి విజయం సాధించింది. మెజిస్ట్రేట్ జట్టు తరపున సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు మరియు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ బ్యాటింగ్ చేసారు. విజయం సాధించిన జట్టుకు ఆగస్టు 15 రోజు బహుమతి ప్రధానం ఉంటుందని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ మరియు క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్ లు తెలిపారు. ఈ క్రీడలో ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రామ్ దాస్, ఈసి కార్యవర్గ సభ్యులు ఓగులపు శేఖర్,మన్నె గంగాధర్, గురిజెలా గోపి, గజభీంకర్ వెంకటేష్, విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు వట్టిమల్ల గంగాధర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘ జిల్లా కార్యవర్గ సభ్యుడికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (12) :** జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘ కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన రాడే శ్రీనివాస్ ను మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యలయం ఆవరణలో శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూస రాజేశ్వర్, వీడీసీ చైర్మన్ జనశంకర్ ,తేలు నరేష్ తోట ఆనందం, తేలు రమేష్, బైన మల్లేష్,రాడే సాయిలు,దుద్దుల గంగారెడ్డి, తేలు నర్సయ్య, అడప అంజయ్య, తేలు ప్రవీణ్,లక్ష్మణ్,కనక జగ్గన్న,రాడే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలలో అందుబాటులో ఎఇఓలు

**-రైతభీమ చేసుకోడానికి నేడే చివరి అవకాశం**

**-ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (12) :** రైతు తమ యొక్క భూమికి సంబదిత జరిగిన రిజిస్ట్రేషన్ తదితర మార్పులు జరిగిన వారు రైతభీమ చేసుకోడానికి అగష్టు 13 నేడె చివరి అవకాశం ఉందని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధ్వర్యం లో రైతు బీమా కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 పాలసీ సంవత్సరానికి గాను రైతుభిమ చేసుకోడానికి చివరి తేదీ 13 ఆగస్ట్ 2025 గా నిర్ణయిస్తు వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిదని ఇప్పటికే రైతుల నుండి దరకాస్తులు తిసుకోవటం జరిందని ,ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం ,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని రైతులు తమ గ్రామల కు చెందిన గోదుర్, ఇబ్రహింపట్నం, వర్షకోండ, వేములకుర్తి గ్రామలలోని రైతు వేదికలలో సంబదిత వ్యవసాయ శాఖ విస్తరణ అదికారులు అందుబాటులో ఉంటారని వారికి తమ నుతనంగా అయిన కొత్త పట్టా దారు పాస్ బుక్ లు రైతులకు జూన్ 5 వరకు వచ్చిన వారికి , ఇంతవరకు రైతు బీమా చేసుకోని రైతులు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు ఫారం, రైతు పట్టా దారుపాస్ బుక్ (లేదా) జిరాక్స్,రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్,14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమా కి అర్హులు అవుతరని సంబదిత పత్రలను వ్యవసాయ శాఖ అధికారులకు అందజేసి రైతు భిమా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సుచించారు. ఈకార్యక్రమంలో ఎఇఓ లు వినోద్,సాయికృప,రవళక,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో సంకటహార చతుర్థి వేడుకలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 12 :** మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థి మహెూత్సవం ఘనంగా జరిగింది. భక్తులు ఆలయంలో గణపతి, సుబ్రమణ్యం, అయ్యప్ప స్వామి, పంచముఖ అంజనేయస్వామి వారిని దర్శనం చేసుకోన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అర్చకులు అశోక్ శర్మ,సాగర్ శర్మలు ఆలయంలో గణపతి హెూమం నిర్వహించారు. సాయత్రం గణపతి కి పంచామృత అభిషేకాలు,లక్ష గర్కబిల్వలతో అర్చణ,చక్కర అభిషేకం జరిగింది. అనతరం అలయ ప్రాంగణంలో స్వామి వారి పల్లకి సేవ జరిగింది. అనతరం చంద్ర దర్శనం రాత్రి 09-17 నిమిషాలకు చేసుకోని భక్తులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో బిక్షను స్వికరించారు. లాంభోదరునికి ప్రీతి పాత్రమైన మంగళవారం సంకట హర చతుర్థి రావటంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఈకార్యక్రమంలో అలయకమిటీ అధ్యక్షుడు దోమ్మటీ ప్రవిణ్, ఉపాధ్యక్షుడు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,పడిగెల నరేంధర్, జింధం శ్రీనివాస్, రోషం బాలు,గుండా లవకుమార్,పడిగెల నరేష్, బండారి విజయ్ ,ర్యాగెల శ్రీనివాస్, గంప రాజేష్,ర్యాగెల కనకసోమేశ్వర్,ర్యాగెల లక్ష్మణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో గులాబీ జెండా ఎగరాలి



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 12 :** మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ పార్టీ జెండాలు ఎగరాలని, ఇందుకోసం ప్రతీ కార్యకర్త నాయకులు అంకితభావంతో పనిచేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లురి రాంచెందర్ గౌడ్ సూచించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులకు దిశా నిర్దేశాలను తెలియజేస్తూ బీఆర్ఎస్ గెలుపులో అందరూ కలిసికట్టుగా పార్టీ నిర్ణయించిన వ్యక్తిని ఏకగ్రీవంగా గెలిపించుకునే విధంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, వెల్గటూర్, ధర్మపురి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,పత్తిపాక వెంకటేష్,ముల్కల్ల గంగారాం, అల్లం దేవమ్మ, నాయకులు పెద్దూరి భరత్, మూగల సత్యం, కుశనపల్లి రవి,కొప్పుల సాగర్,బాలసాని సత్యం,పోడేటి రవి గౌడ్,అల్లం శంకరయ్య, కేతవేణి రవి,అల్లం రవి,దోనకంటి పోచయ్య,అల్లం విక్రమ్, ధ్యవనపల్లి వెంకటేష్,రామిల్ల సత్తయ్య, వటకాపురం శంకరయ్య,వటకాపురం లచ్చయ్య, అల్లం స్వామి,బిళ్లకూరి సత్తయ్య,తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ కళాశాలలో ఘనంగా ఇంటర్నేషనల్ యూత్ డే యాంటీ ర్యాగింగ్ డే





**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 12 :** కోరుట్లలోని వెటర్నరీ సైన్స్ కళాశాలలో ఇంటర్నేషనల్ యూత్ డే, యాంటీ రాగింగ్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వయస్సులో చిలిపి చేష్టల కు సమయం వృథా చేయకుండా తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని ఆయన సూచించారు. లెక్చరర్ల నుండి మంచి విజ్ఞానాన్ని పొందాలని, ఆవారాగా తిరగడం,మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం, ర్యాగింగ్ వంటి చెడు అలవాట్లను పూర్తిగా దూరం పెట్టాలని పిలుపునిచ్చారు. ర్యాగింగ్ కారణంగా జూనియర్ విద్యార్థులు మన స్థాపానికి గురై గొడవలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటాయని, ఇవి భారతీయ సంస్కృతికి చెడ్డపేరు తెస్తాయని ఆయన పేర్కొన్నారు. మంచి నడవడికతో చదువుపై ఆసక్తి పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించి, కోరుట్ల వెటర్నరీ కళాశాల రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## ఎంపిడిఓను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి,వెల్గటూర్,ఆగస్టు 12 :** వెల్గటూర్ నూతన మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) గా బాధ్యతలు స్వీకరించిన దొండ కృపాకర్ ను మంగళవారం మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లురి రాంచెందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,స్థానిక మాజీ ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పత్తిపాక వెంకటేష్,ముల్కల్ల గంగారాం పట్టణ అధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల సురేష్,నాయకులు పోడేటి రవి గౌడ్,కుశనపల్లి రవి,ఏపీఓ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరంగా యాత్ర



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 12 :** మెట్ పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో భాజపా రాష్ట్ర సూచనల మేరకు మంగళవారం మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిలుగా హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ రుద్ర శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్,పాల్గొనగా కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ జరిపారు. ఇందులో మండల కన్వీనర్ చిలువెరీ మల్లేష్ యాదవ్,బూత్ అధ్యక్షులు ప్రతాప్, నాగేల్లి సంజీవ్, సుభాష్,శేఖర్,రవీందర్,చిన్నమల్లయ్య,రాజు, రమేష్, చిరంజీవి మండల ప్రధాన కార్యదర్శి మేడి చెల్మల రవి,కొట్టాల శ్రీనివాస్,మీసాల ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లె సంగయ్య సేవలు చిరస్మరణీయం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 12 :** కీ.శే. అల్లె సంగయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్వర్గీయ అల్లె సంగయ్య 5వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వారి కుటుంబ సభ్యులు యాచకులకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక మంచి విద్యావేత్తగా, వక్తగా, ఉపాధ్యాయునిగా సంగయ్య ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారని, విద్యారంగానికి ఆయన చేసిన సేవలు మరవలేనివని అన్నారు. తనదైన శైలిలో అద్భుతమైన ఉపన్యాసాలతో విద్యార్థులను చైతన్యవంతం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అల్లె లక్ష్మణ్, అల్లె సత్యనారాయణ, అల్లె సతీష్, బోగ నవీన్, నామాల రాకేష్, అల్లె నారాయణ, అల్లె ఆనంద్, ముల్క ప్రసాద్, దగ్గుల నర్సయ్య, చెన్న రవి, అల్లె అంజయ్య, ముదుల్కర్ శ్రీనివాస్, తాటికొండ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో కత్తి దాడి నిందితుడు రిమాండ్‌కు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 12 :** కోరుట్ల పట్టణంలోని బంజారా నగర్‌కు చెందిన లకావత్ గణేష్ (26, తండ్రి బిక్షపతి, లంబాడ కులం) గతంలో ఐచర్ వ్యాన్ డబ్బుల విషయంలో ఉన్న విభేదాలను మనసులో పెట్టుకొని, శ్రీనివాస రోడ్‌కు చెందిన పోతువంచ గిరిరాజుపై కత్తితో దాడి చేశాడు. ఈ సంఘటన ఆగస్టు 11వ తేదీ రాత్రి 11:30 గంటలకు చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం, గణేష్ కత్తితో గిరిరాజును చంపాలనే ఉద్దేశంతో దాడి చేయగా, గిరిరాజు తప్పించుకోవడంతో కత్తి అతని ఎడమ తొడకు తగిలి గాయమైంది. గాయపడిన గిరిరాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు.(ఆగస్టు 12) నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు కోరుట్ల పోలీసులు తెలిపారు.

# మంత్రి పొన్నం ఇలాకాలో రైతుల అవస్థలు దురదృష్టకరం

**-రైతుల బాధలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పట్టవా**
**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి**



**చురకలు విలేఖరి చిగురు మామిడి ఆగస్టు 12 :** మండల కేంద్రంతో పాటు ఇందుర్తి గ్రామంలో మంగళవారం యూరియా బస్తాలు ఇస్తున్నారని తెలవడంతో వేకువ జామునా నే రైతన్నలు వర్షం సైతం లెక్కచేయకుండా గంటల తరబడి లైన్లో నిల్చుని బస్తా కోసం నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలోనే ఇలాంటి దుస్థితి ఉండడం బాధాకరమని అన్నారు.ముందస్తు ప్రణాళికలు లేకుండా అధికారులు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్లనే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రైతులకు సరిపడా యూరియా తీసుకొచ్చాము యూరియాకు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని మంత్రులు హైదరాబాద్‌లో కూర్చుని చెబుతున్నారని కానీ అది ఆచరణలో ఏమాత్రం అమలు కావడం లేదని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి ఇన్చార్జిగా ఉన్నాయి జిల్లాలోనే రైతులకు యూరియా అందించలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడం సిగ్గుచేటు అన్నారు.రైతు రాజ్యం అని చెప్పే నాయకులకు రైతుల కష్టాలు పట్టడం లేదా అని ప్రశ్నించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతు న్నాయని చిత్తశుద్ధి ఉంటే వెంటనే యూరియా కొరతను నివారించేందుకు కృషి చేసి ప్రతి రైతుకు యూరియా సరిపడా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# షీ టీం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 12 :** రామగుండం సి.పి ఆదేశాల మేరకు గోదావరిఖని,రామ్ నగర్ లోని సక్రెడ్ హార్ట్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాల్లో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, స్నేహలత సురేష్ మరియు , ప్రిన్సిపాల్ సిస్టర్ ఆరోగ్య మేరీ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 12 :** మాదకద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరికి బాధ్యత అని రామ గుండం ఎస్సై జి సంధ్య అన్నారు. మంగళవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మత్తు వదులు వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎస్.ఐ ఎం జి. సంధ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలత మాట్లాడుతూ నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళ ల హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్య, లింగ వివక్షత, పోక్సో చట్టం, బాల సదనం సేవలు తదితర



అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. మోహన్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, డిఅడిక్షన్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతికి రాఖీ కట్టిన అంతర్గాం విద్యార్థిని



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 12 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఆరుముళ్ల కుమార్‌బి కావ్య దంపతులకు కూతురు సౌమ్య ఎల్లంపల్లి కేజీబీవీ గురుకుల పాఠశాల నుండి రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రపతితో రాకి వేడుకల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆరు ముళ్ళ కుమార్ బికావ్య దంపతులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామం అయినప్పటికీ ఒక రైతు కుటుంబంలో పుట్టినప్పటికీ మా కూతురు చదువు గొప్పగా చదవడం వలన దానిని గ్రహించిన పాఠశాల యజమాన్యం మా పాపను ఎంపిక చేసి రాఖీ పండుగ సందర్భంగా ఢిల్లీకి తీసుకువెళ్లి రాష్ట్రపతికి కలిసి రాఖీ కట్టి రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొనడం మాకు చాలా ఆనందంగా ఉందని దీనికి సహకరించినటువంటి పాఠశాల ప్రిన్సిపాల్ ఆంగ్లం ఉపాధ్యాయురాలు లత కు మేము ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాపకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించినటువంటి పాఠశాల యజమాన్యానికి రుణపడి ఉంటామని వారు తెలిపారు.

## ఎల్లమ్మ ఆలయానికి గుడిగంటలు బహుకరణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 12 :** పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయంలో పోగుల భూమయ్య స్మారకార్థం పోగుల స్వప్న మహేష్ 3 గుడిగంటలు బహుకరించారు. దేవాలయంలో మంగళవారం గుడి గంటలను గౌడ సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా భూషణ వేణి సురేష్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు, దయవల్ల వారికి కోరిన కోర్కెలు తీరడంతో గుడిగంటలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు రేగుంట సురేష్ గౌడ్, సభ్యులు తిర్రి సమ్మయ్య గౌడ్, రేగుంట ప్రభాకర్, తిర్రి రఘు, తిర్రి శ్రీనివాస్ గౌడ్, బొబ్బిలి శంకరయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా బిసి కథన బేరి వాయిదా

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 12 :** వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేయు నిమిత్తం కరీంనగర్ నగరంలో కరీంనగర్ పూర్వ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో బీసీ కథనభేరి కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో తేదీ 14, 15, 16, మరియు 17 రోజులలో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు ప్రభుత్వ వాతావరణ శాఖ సూచనలు మేరకు మరియు ప్రభుత్వ ముందస్తు హెచ్చరికల దృష్టి యందుచుకొని తేదీ 14. 8.25 గురువారం రోజున భారత రాష్ట్ర సమితి పూర్వపు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బిసి కథన బేరి వాయిదా వేస్తున్నాము.. తదుపరి వాతావరణం అనుకూలించిన తదుపరి నిర్వహించబడుటకు తేదీ నిర్ణయించుటకు చర్యలు తీసుకుంటామము.కావున భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు మరియు బారాస అభిమానులు గమనించగలరనీ కోరుతున్నాను.

## యూరియా కొరత తీర్చాలని రైతుల ధర్నా

**-రైతుల ఆందోళనకు మద్దతుగా**
**రోడ్డుపై బైఠాయించిన బి ఆర్ ఎస్ నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12 :** రైతుల పంటలకు అవసరమయిన యూరియా లభించడం లేదని ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ ప్రాంతంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ఎదుట రైతులు ఆందోళనకు దిగారు.కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై పలు గ్రామాల రైతులురాస్తారోకో చేశారు.రైతుల ఆందోళనకు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపి రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం వెంటనే యూరియా కొరత తీర్చాలని డిమాండ్ బి ఆర్ ఎస్ నేతలు డిమాండ్ చేశారు.కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు.రైతులు చేపట్టిన ఆందోళన స్థలానికి ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి తన పోలీస్ సిబ్బందితో చేరుకొని ధర్నా విరమించాలని కోరారు.కలెక్టర్ వచ్చేవరకు తాము ఆందోళన విరమించ మని రైతులు,బి ఆర్ ఎస్ నాయకులు భీష్మించారు. రైతులు వారికి మద్దతుగా బిఆర్ఎస్ నాయ కులు నిర్వహించిన రాస్తా రోకో మూలంగా కామారెడ్డి సిరిసిల్ల రహదారిపై వాహ నాలు నిలిచి పోయాయి.దీంతో ఇరువైపుల ప్రయాణించే ప్రయాణికులు,వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.

# ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**
**-కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా మోడీ కానుకగా సైకిళ్ల పంపిణి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12 :** విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పిలుపు నిచ్చారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదిన సందర్భంగా భారత ప్రధానిమోడీ కానుక పేరిట ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71 మంది 10వ తరగతి విద్యార్థులకు సైకిల్లను మంగళవారం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించాలని కోరారు.విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి కృష్ణ హరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర చార్యులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మాజీ అధ్యక్షులు పోన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి,చందుపట్ల లక్ష్మారెడ్డి,పట్టూరి రాజేశం గుప్తా, రావుల గాల్ రెడ్డి గోగూరి ప్రదీప్ రెడ్డి, మిర్యాల్కర్ రవి, మారవేణిరంజిత్, నంది నరేష్ , పట్టణ అధ్యక్షులు గంట బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన ఉద్యోగుల సంఘం నేతలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 12 :** రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారాని అరుణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు సృజన, శంకరమ్మ, రమ, శిరీషా, శేఖర్ రెడ్డి, షౌకత్, తదితరులున్నారు.

# 63వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 12 :** జగిత్యాల జిల్లా కేంద్రం లోని పురాతనమైన శ్రీ లోకమాత పోచమ్మతల్లి దేవాలయంలో లోక కళ్యాణార్థం జరిపే 63వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 20 నుండి 22 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.మంగళవారం ఆలయం లో జగిత్యాల ఆర్డీఒ పులి మధుసూధన్ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డిఒ పులి మధుసూధన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పురాతనమైన శ్రీ లోకమాత పోచమ్మతల్లి దేవాలయం ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని, శ్రీ లోకమాత పోచమ్మతల్లి పూర్వకాలం నుండి అంటే జగిత్యాల ఊరు పుట్టినప్పటి నుండి ఇక్కడ స్వయంభు వెలిసిన తల్లి జగిత్యాల ప్రజలను నిరంతరం కాపాడుతుందన్నారు. 1962 నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషదాయకమని, ఈ ప్రాంత ప్రజలందరు అన్ని రంగాలలో అభివృద్ధి కావాలని, పంటలు పరిపుష్టంగా పండాలని ఆకాంక్షించారు. అందరిపై అమ్మవారి దయ ఉండాలని కోరుతూ ప్రతి యేడాది నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ యేడాది కూడా లోక కళ్యాణార్థంలో భాగంగా ఈ నెల 20-8-2025 బుధవారం నుండి 22-08-2025 శుక్రవారం వరకు 63వ వార్షికోత్సవం జరుపనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అమ్మవారు పండితుడు, పామరుడు, పెద్ద, చిన్న, అనే బేధం కూడా లేకుండా అందరికి అందుబాటులో ఉండి సేవలందుకుని అందరి కోరికలు అనాది కాలం నుండి తీర్చుతున్నదని ఈ సందర్భంగా అన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, నాగమల్ల మనోహర్, రేపల్లె హరికృష్ణ, డాక్టర్ రాజగోపాలచారి, జనగామ గంగాధర్, రాఘవచారి, వడ్లూరి హరి, అయిల చంద్రప్రకాశ్, ములస్తం శివకుమార్, ఆలయ పూజారి అంగడిమఠం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దగ్ధమైన గోడౌన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 12 :** మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో దగ్ధమైన గన్ని సంచిల గోడౌన్ ను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మెట్ పల్లి ఆర్డీవోకు పలు సూచనలు చేశారు. పక్కన కాలనీ వాసులు నివాసం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ముందు ముందు ఎటువంటి నష్టం జరగకుండా మళ్లీ ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.రెండు రోజుల నుండి మంటలు ఆర్పడానికి కష్టపడుతున్న అగ్నిమాపక సిబ్బందికి మరియు మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారు సాయిరెడ్డి ఆకుల ప్రవీణ్, మొరపు తేజ,జెడి సుమన్,సాగర్,భూమేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 12 :** సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైద్రబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించ నున్న మహాధర్నా పోస్టర్ను మంగళ వారం పిఆర్టియూ టిఎస్ జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనందావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి, టిజెఎసి జిల్లా శాఖ చైర్మన్ నాగేందర్ రెడ్డి, కన్వీనర్ రవిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్రెడ్డి పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ పెన్షన్ విద్రోహదినం సందర్భంగా హైద్రాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల న్నారు.ఈ మహాధర్నాకు ఉపాధ్యా యులు, ఉద్యోగులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుగుణాకర్, ఏవిఎన్. రాజు, భూపాల్రావు, చంద్రశేఖర్రెడ్డి, రాజేందర్రెడ్డి, రత్నాకర్రావు, జమున, చందన, వేణుగోపాల్రావు, పద్మ, అనుజ, విజయరావు, ఉమేష్, శ్రీనివాస్, ప్రభాకర్, వాజిద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలను సంఘాల్లో చేర్చాలి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 12 :** అర్హులైన మహిళలను మహిళ సంఘాల్లో చేర్చాలని డిఆర్డివో రఘువరణ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏఎంపి, సిసిలు, మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డివో రఘువరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పానికి అనుగుణంగా సెర్ప్ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంకా మహిళ సంఘాల్లో చేరని వారిని గుర్తించి మహిళ సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాల న్నారు. ఈ నెల 14 వరకు మండల, గ్రామస్థాయిల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 15 నుండి 30 వరకు నూతన సంఘాలు ఏర్పాటు చేసి బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించాలని సూచించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ అనిత, లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, సెర్ఫ్ ఏపిడి సునీత, జిల్లా ఐబి డిపిఎం విజయభారతి, మార్కెటింగ్ డిపిఎం రమేష్, ఫైనాన్స్ డిపిఎం నారాయణ, పెన్షన్ డిపిఎం నాగేశ్వర్రావు, మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఆగస్టు 12 :** సారంగాపూర్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ ) జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా పాఠశాల బోధన తరగతులు, భోజన వసతులు, వసతి గృహానిర్వహణ,స్టోర్ రూమ్ ,వంట గది శుభ్రత, విద్యార్థినుల హాజరు, తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినుల అభ్యాసం, సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ,చిన్న చిన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.పాఠశాలలో సౌకర్యాల పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాధర్, ఎంఈఓ కిషోర్, సిఐ సుదాకర్, ఎస్ఐ గీత,మండల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 12 :** ధర్మపురి మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఇంచార్జి తహశీల్దార్ సుమన్ కు వినతిపత్రం సమర్పించారు. మంగళవారం మండలంలోని నక్కలపెట్ లో గ్రామ బూత్ ల 19,20,21,22 మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా హర్ గర్ తీరంగా బైక్ ర్యాలీ ధర్మపురి మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ధర్మపురి మండల మండలంలోని పలు గ్రామాలలో డ్రైనేజీల పాఠశాలలోని మరుగుదొడ్లు పిల్లల కు అందుబాటులో ఉండేలా, కమలాపూర్ బోలి చెరువు ఎస్సారెస్పీ ద్వారా నింపి క్రిందనున్న కమలాపూర్ రామయ్య పల్లె తిమ్మాపూర్ గ్రామాల రైతులకు సాగుకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్మపురి



మండల తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హర్ ఘర్ తీరంగా కార్యక్రమ మండల ఇంచార్జ్ నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మహాసంపార్క్ అభియాన్ కార్యక్రమం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాను సారం, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సూచన మేరకు కేంద్రప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రైతుల కు పసాల్ బీమా వ్యవసాయానికి పనిముట్ల సబ్సిడీ వ్యవసాయానికి సంబంధించిన ఫర్టిలైజర్స్ కు సంబంధించిన ఎరువుల సబ్సిడీ మరియు మహిళలకు నిరుపేదలకు జన్ధన్ ఖాతాల ద్వారా, ముద్ర లోన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ సిద్ధాంతంతో కింది స్థాయి నిరుపేదల వరకు సబ్సిడీ పథకాలు అందేలా చూస్తున్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వానిదే అని తెలిపారు. యావత్తు దేశ ప్రజలు గుర్తిస్తూ రాష్ట్రంలో కూడా బిజెపి రావాలని డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణలో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు కోరుకుంటున్నట్లు ఆశాభవం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఒగెటి అంజన్న ,స్వర్గం వీరేశం, పోతురాజుల తిరుపతి, ప్రధాన కార్యదర్శులు కామెర ప్రభాకర్,జెల్లా వినోద్, కార్యదర్శి రంగు శ్రీధర్ సీనియర్ నాయకులు గడ్డం శంకర్, అరుగుల మల్కన్న, కాంద్రపు రమేష్, కోడిగంటి కిరణ్, బూత్ అధ్యక్షులు గడ్డం వినోద్, అన్నపురం పెద్దన్న బరిగేల మహేష్ సింగం శంకర్ బర్కం గణేష్, పోచమల్లు సాయిని సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి సింహాగర్జనను విజయవంతం చేయాలి

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 12 :** కరీంనగర్లో ఈ నెల 14న నిర్వహించ తలపెట్టిన బిసి సింహాగర్జన సభను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ



ఎల్.రమణ, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతలో కలసి కార్యకర్తల సన్నాహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బిసిలకు మోసపూరిత హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకు కరీంనగర్లో ఈ నెల 14న బిసి సింహాగర్జన సభను నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరవుతారని తెలిపారు. ఈ సభకు బిసి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గట్టు సతీష్, ఆనంద్ రావు, గంగాధర్,మల్లేష్,రాజు,మహిపాల్ రెడ్డి, సందీప్ రావు,ఆవారి శివ కేసరి బాబు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు , ఎంపీ వంశీకృష్ణల చిత్రపటాలకు క్షీరాభిషేకం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పాలకుర్తి) ఆగస్టు 12 :** పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలోని రైల్వే గేట్ సమీపంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కన్నాల సింగల్ విండో డైరెక్టర్ తొగరి తిరుపతి, సతీష్ పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అర్కాల సతీష్ తెలిపారు. కన్నాల వద్ద గల రైల్వే గేట్ ఆటంకం కలగడంతో ఇబ్బంది పడ్డ ప్రజలకు శుభవార్త మంత్రి శ్రీధర్ బాబు మరియు గడ్డం వంశీకృష్ణులు తెలియజేశారు. ఇక్కడ 86 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లై ఓవర్ నిర్మించడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీరికి క్షీరాభిషేకం చేసేందుకు కన్నాల గేటు వద్ద 10 గంటలకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అలాగే ఫ్లై ఓవర్ పూర్తి అయితే కన్నాలా రానాపూర్





ఎలుకలపల్లి, కమాన్ పూర్ నాగారం రొంపిగుంట సిద్ది పల్లె తోపాటు బసంత్ నగర్ తదితర గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఏర్పడుతుందని వారు తెలిపారు. ఈ క్షీరాభిషేక కార్యక్రమానికి పాలకుర్తి మండలం కన్నాల రానాపూర్ బసంత్ నగర్ నుండి శ్రీధర్ బాబు మరియు వంశీకృష్ణల అభిమానులు భారీ ఎత్తున రావాలని వారు కోరారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 12 :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారుల ను ఆదేశించారు. మంగళ వారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనుల పురోగతిపై నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు,హౌసింగ్ అధి కారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండ లాల వారీగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు,ఇళ్ల నిర్మాణాల ప్రగతి వివరాల ను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గం లో ఇందిమ్మ ఇళ్ల నిర్మా ణాల ను వేగవంతం చేయా లని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నా రు. ఇప్పటి వరకు నిర్మాణా లు చేపట్టి వారి ఇళ్లను రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలన్నారు. గృహనిర్మాణ సంస్థ అధి కారులు,ఎంపీడీవోలు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు తగు సూచన లు చేయాలన్నారు. బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు వీవీ వరలక్ష్మి (మానకొండూర్),జి. కృష్ణప్రసాద్ (శంకర పట్నం),వి. సురేందర్ (తిమ్మాపూర్), డి. శ్రీనివాస్ (గన్నేరువరం),కె. ప్రవీణ్ (బెజ్జంకి), వై. శశికళ( ఇల్లంతకుంట) తోపాటు ఆయా మండలాల హౌసింగ్ ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.



## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 12 :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన పనులు ప్రారంభించాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు భారతం దేవమ్మ ఇల్లుకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల, వార్డు ఇన్చార్జీలు రజాక్, గంగారెడ్డి, శేఖర్, నరేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొహమ్మద్ షాకీర్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 12 :** మండలంలోని వెల్లుల శ్రీ ఎల్లమ్మ దేవాలయ హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిపినట్లు కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డీ పేర్కొన్నారు. మంగళవారం జాతర అనంతరం హుండీ లెక్కింపులో భాగంగా దేవాదాయశాఖ జిల్లా పరిశీలకులు ఎం. రాజమొగిలి పర్యవేక్షణలో వివిధ సేవా టిక్కెట్లు,అమ్మవారి హుండీ ద్వారా మొత్తం రూ 24.475 వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు అమ్మవారికి మొక్కులు చెల్లించూసుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యలు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పట్టణ పోలీసు శాఖ పర్యవేక్షణ చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కే. కాంతరెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ డిప్యూటీ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ,గంగవ్వ ఉన్నారు.

## న్యాయవాదుల విధులు బహిష్కరణ

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 12 :** ఆసిఫాబాద్ కోర్టులో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గా విధులు నిర్వహిస్తున్న పి.నరహరి పైన జరిగినటువంటి దాడిని ఖండిస్తూ మంగళవారం ధర్మపురి కోర్టు విధులు బహిష్కరించారు. ఈ నిరసనలో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్ మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వెంటనే అమలు చేయాలని, అడ్వకేట్ నరహరి పైన దాడి చేసిన వ్యక్తులపై హత్య ప్రయత్నం కేసు పెట్టి నిందితులని శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, మరియు రైతు రాజేష్, అప్పల నిరంజన్, ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్, బందెల రమేష్ ,రాముడు రాజేష్, కస్తూరి శరత్ ,సుంకే రాజు, కలమడుగు కీర్తి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## శాఖాపూర్ నుండి కొండాపూర్‌కు బిటి రోడ్డు నిర్మాణం



**చురకలు విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం శాఖపూర్ నుండి కొండాపూర్ కు వెళ్లే రహదారి రైతులకు, వాహన దారులు వెళ్లేందుకు ఇబ్బందిగా మారడంతో ఈ విషయాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సంబంధితఅధికారు లతో మాట్లాడి మంజూరి చేయించడంతో మంగళవారం బీటి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు టి,శైలందర్ రెడ్డి తెలిపారు. బిటిరోడ్డు నిర్మాణం జరగడంతో ఆయా గ్రామల రైతులు, వాహనదారులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాతంత్రం కోసం పోరాడింది వామపక్షాలే

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 12 :** స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసింది వామపక్ష పార్టీలే అని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం హుజురాబాద్ పట్టణం లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాము యాదవ్ శ్వేత అరుణపతాకాన్ని ఎగుర వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృ భూమి విముక్తికై నాడు వామపక్ష పార్టీలు వాటి అనుబంధ సంఘాలు ఉద్యమించాయని అన్నారు. 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వ హించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. దేశ స్వతంత్ర, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన జాతీయ విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపేల్లి రోహిత్,మండల నాయకులు గణేష్, శ్రీకాంత్, మణికంఠ, రవి, కిరణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్స్, బిడి టీం ప్రత్యేక తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 12 :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళ వారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్స్, బిడి టీంల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల, మెట్పల్లి పట్టణ"ల్లో ప్రధాన ప్రదేశాలు, కార్యాలయాలు,సమావేశ ప్రాంగణాలను, ముఖ్య రహదారులు, వంతెనల వద్ద బృందాలు ప్రత్యేక తనిఖీలు చేపట్టాయి.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అనుమానస్పద వాహనాలు, సంచులు,పార్సిళ్లు,వదిలేసిన ప్యాకేజిలు. అనుమానస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించామని,ప్రజలు కూడా అనుమానస్పద వ్యక్తులను, వస్తువులు గమనిస్తే పోలీసులకు సమచారం అందించాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయండి

**-మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 12 :** రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ బిజెపి నేతలు మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతి పత్రం సమర్పించారు.నగరం లోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధానంగా రోడ్లు ,వీధి వాహనాలు దీపాలు,తాగునీటి సౌకర్యలను కల్పించాలన్నారు.నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలివెళ్లే రహదారులపై దృష్టి సారించాలని,ఆ రహదారుల స్థితి గతులను తెలుసుకొని ,ముఖ్యంగా గుంతల రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చుడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు ఈ సందర్భంగా కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు మంజుల-రమేష్,తాజా మాజీ కార్పొరేటర్లు వంగల శ్రీదేవి-పవన్,కొలగాని శ్రీనివాస్,కాసర్ల ఆనంద్, దురిశెట్టి అనుప్ , బండ సుమా-రమణారెడ్డి,కొలిపాక అంజయ్య,రాపర్తి ప్రసాద్,కొలిపాక శ్రీనివాస్,నాగ సముద్రం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రభుత్వ సంక్షేమ

# పథకాలు అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచ్ పదవులకు పోటీపడే అభ్యర్థుల దరఖాస్తులను స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 12 :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులే గెలిపిస్తాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట మండల జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ సర్పంచ్ పదవులకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల నుండి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మంగళ వారం దరఖాస్తులను స్వీకరించారు. ఎల్లారెడ్డిపేట మండల జెడ్పిటిసి అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి పదిమంది వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా ఎంపీటీసీ స్థానాలకు సర్పంచ్ పదవులకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్న సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరికి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని ఆయన చెప్పారు.వారికి నామినేట్ పదవుల విషయంలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాట నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించి ఎన్నికల్లో ప్రజలను ఓటు అడగాలని ఆయన కోరారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత రైతన్నలను మోసం చేసిందని వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత లేదని శాసనసభల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించినట్టే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు గూడా విజయా రెడ్డి మేడిపల్లి దేవానందం,బండారి బాల్రెడ్డి, నంది కిషన్,ఎడ్ల రాజ్ కుమార్ వంగా మల్లారెడ్డి పొన్నాల మల్లారెడ్డి, గంగన్న యాదవ్, ఏ ఏం సి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్, గుల్లపల్లి లక్ష్మారెడ్డి పొన్నాల తిరుపతిరెడ్డి, శెట్టిపల్లి బాలయ్య మేడిపల్లి రవీందర్ కృష్ణారెడ్డి, నాయకులు బానోతు రాజు నాయక్, ఉప్పుల రవీందర్, మూర్తి వెంకటేష్, పద్మా రెడ్డి పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అంతేర్పుల గోపాల్,పుల్లయ్య గారి తిరుపతి గౌడు పాల్గొన్నారు.

# భూ సమస్యలు త్వరగా పరిష్కరించాలి



**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 12 :** తిమ్మాపూర్,గన్నేరువరం మండలాల పరిధిలోని జూగుండ్ల-గోపాలపూర్ గ్రామాల్లో నెలకొన్న భూసమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆ గ్రామాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్, జిల్లా సర్వే,భూరికార్డులశాఖ సహాయ సంచాలకునితో కలిసి సందర్శించి సమస్యాత్మకమైన 8 ఎకరాల స్థలాన్ని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గోపాలపూర్ గ్రామంలో ఒక రైతుకు, దళితులకు మధ్య భూవివాదం చాలా ఏళ్లుగా కొనసాగుతున్నదని, 178 సర్వే నెంబర్ లో దళితులకు చెందిన 8 ఎకరాల భూమి రికార్డుల్లో తప్ప మోఖాపై లేదని, ఆ భూములు ఆక్రమణలకు గురైనదని దళితులు ఆందోళన చెందుతున్నారన్నారు. దళితుల భూమి విషయంలో ఇరు గ్రామాల్లో రగులుతున్న భూ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే జిల్లా అధికార యంత్రాంగాన్ని ఇక్కడకు తీసుకు వచ్చినట్టు ఎమ్మెల్యే వివరించారు. ఆ 8 ఎకరాల కొలతలు,హద్దులు తేల్చాలని, ఇందుకోసం సత్వరమే భూ సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చాలా కాలంగా నలుగుతున్న భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం తహసీల్దార్ జె.నరేందర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, రెడ్డిగాని రాజు, ఉప్పులేటి రాజు, ఉప్పులేటి సతీష్, బాలయ్య, హసన్ తదితరులు పాల్గొన్నారు.